# కానుక

దర్భా లక్ష్మీ అన్నపూర్ణ

A

అడల్ట్స్ ఓన్లీ కథ!

గదిలో హఠాత్తుగా పరచుకున్న నిశ్శబ్దం! అప్పటిదాకా గలగలమని కబుర్లు చెప్పిన వాళ్ళందరూ వాళ్ళిద్దరికీ కాసేపు ఏకాంతాన్ని కలిగించాలన్న ఉద్దేశ్యంతో ఒకరికి ఒకరు సైగలు చేసుకుని ఒక్కొక్కళ్ళే ఆ గదిలోంచి నెమ్మదిగా నిష్క్రమించారు.

చివరిగా గదిలోంచి బయటికి వెళ్ళబోయిన కావేరి ఏదో హఠాత్తుగా జ్ఞాపకం వచ్చినట్టుగా వెనక్కి తిరిగి వచ్చి ఆడపడుచు చెవిలో గుసగుసగా అంది. ''పెళ్ళికి ముందు దొంగచూపులు, చెయ్యి చెయ్యి తగిలించుకోడాలు భలే పసందుగా వుంటాయ్. ఇది నిజమో కాదో సాయంకాలం చెబుదువుగాని లే!'' అంది సౌరభతో.

అనంత్‌కి, సౌరభకి ఇంకో వారం రోజుల్లో పెళ్ళి జరగనుంది. అనంత్ సౌరభని చూసి వెళ్దామని వచ్చాడు ఒకసారి.

సౌరభకి కాస్త దూరంగా వేరే సోఫాలో కూర్చున్న అనంత్ చిన్నగా నవ్వుకున్నాడు వదిన గారు ఆడపడుచుతో ఏదో తన గురించే చెబుతోందని గ్రహించి.

''ఇదిగో అనంత్! తలుపులు దగ్గరికి మాత్రమే వేసి వెళ్తాను! విరహం ఎంతగా తొందరపెట్టినా.. ఊహూ!'' అంటూ ముక్కు మీద వేలు వేసుకుంటూ తొందర కూడదన్నట్టుగా చిలిపిగా నవ్వుతూ చెప్పి వెళ్ళిపోయింది.


ఒక్క క్షణం సౌరభ ఊపిరి తీసుకోవటం మర్చిపోయింది. ఒక్క క్షణంలో ఏదో కొత్త ప్రపంచంలో వున్న అనుభూతి! ఆ ప్రపంచంలో అనంత్, తను తప్ప ఎవరూ లేరు! ఇన్ని గమ్మత్తయిన, రసమయమైన ఆలోచనలు చుట్టుముట్టేస్తున్నాయేమిటి? అతను తన దగ్గరగా రావాలన్న కోరిక- అంతలోనే ఏదో జలదరింపు! అతని స్పర్శ కన్నా అద్భుతమైంది ఈ సృష్టిలో ఇంకేం లేదనిపిస్తోంది.

చటుక్కున లేచివచ్చి సౌరభ పక్కన కూర్చున్నాడు అనంత్. చెవిలో గుసగుసగా అంటున్నాడు-''అంతసేపు ఊపిరి బిగబడితే ఎలా?''

కళ్ళెత్తి పూర్తిగా చూడలేని సౌరభ కొద్దిగా కళ్ళుతిప్పి తన పక్కనే అతి చేరువగా వున్న అతన్ని చూసింది. బలంగా మగసిరి ఉట్టిపడుతున్నట్టుగా వున్న అతని చేతులు సాక్షాత్కరించాయ్!

తన భుజంతో సౌరభ భుజాన్ని సున్నితంగా కదిలించాడు.

''హృదయ స్పందన పెరిగిపోతోంది కదూ!''



వదినగారి మాటలు జ్ఞాపకం వచ్చాయ్ సౌరభకి. అవును! ఇంత అద్భుతంగా వుండేవిటి? ఇద్దరి మధ్యా మౌనంగా దొర్లిపోయిన కొన్ని క్షణాలు! ఆ క్షణాల్లో ఎంత తీయటి అలజడి! ఆరాటం!

''నేను దూరంగా వున్న ఇన్ని రోజులూ ఏం చేశావ్? నన్నెలా జ్ఞాపకం చేసుకున్నావ్!'' అనంత్ గుసగుసగా అడిగాడు.

సౌరభతో అనంత్‌కి పెళ్ళి కుదరగానే ఆఫీసు వాళ్ళు అనంత్‌ని ఒక సంవత్సరం పాటు అమెరికా వెళ్ళి రమ్మన్నారు. అటుపక్క పెద్దవాళ్ళు, ఇటుపక్క పెద్దవాళ్ళు పెళ్ళిచేసి ఇద్దర్నీ పంపించాలని కంగారు పడ్డారుగానీ మంచి ముహూర్తాలు కుదరలేదు. పెళ్ళికి మనసు మొదట్లో తొందరపడినా సంవత్సరం తర్వాత అమెరికా నుంచి వచ్చాకనే అని నిర్ధారణ అయ్యాక ఈ మాత్రం గ్యాప్ జీవితానికెన్నో అపురూపమైన అనుభూతుల్ని పదిలపరుస్తుంది అనిపించింది అనంత్‌కి. ఇష్టసఖికి దూరంగా- కలల్లో ఊహించుకుంటూ కలయిక కోసం ఎప్పుడెప్పుడా అని ఆత్రంగా ఎదురు చూడటంలో వున్న అనుభూతి మళ్ళీ జీవితంలో దొరకమంటే దొరకదు అనిపించింది. ఆశ్చర్యంగా సౌరభకి కూడా అలాగే అనిపించింది. కలయికకి ముందుగా వుండే ఆత్రంతో కూడిన ప్రేమ- తర్వాత గాఢంగా పెనవేసుకుపోయే అనుబంధానికి ఇదీ అని చెప్పలేని ఒక అద్భుతమైన తేడా వుంది. ఆ అనుభూతుల్ని తర్వాతి జీవితంలో తలుచుకుంటే పన్నీటి జల్లులా సుకుమారంగా వర్షిస్తాయ్.

అనంత్ ప్రశ్నకి సమాధానంగా సౌరభ లేచి తన పుస్తకాల రాక్ దగ్గరకి వెళ్ళింది. పదిలంగా లోపల దాచిన ఓ పుస్తకం తీసి తెరిచి చూపించింది. అందులో గులాబి పువ్వు! అనంత్‌లో ఒక్కసారిగా జ్ఞాపకాల వెల్లువ! నీటి బిందువులతో నిండి తాజా గులాబి అతని కళ్ళ ముందు సాక్షాత్కరించింది. తాంబూలాలు పుచ్చుకోవటానికి వచ్చినపుడు చిరునవ్వుతో పలకరింపుగా సౌరభ చేతికి ఇచ్చిన గులాబి అది. దాన్ని చూడగానే ఇచ్చిన ఆ క్షణంలోని భావాలు ఒక్కసారిగా గులాబి సౌరభంలా గుప్పుమన్నట్టుగా అనిపించాయి.

''దీన్ని చూస్తూ, కబుర్లు చెబుతూ మీతోనే వున్నాను!'' కళ్ళనిండా అనంత్ రూపాన్ని నింపుకుని అవి మిలమిల మెరుస్తుండగా అంది సౌరభ! ఒక్క క్షణం ఈ ప్రపంచాన్ని మర్చిపోయి ఆమెవైపే చూస్తుండిపోయాడు అనంత్. ఈ పువ్వులో ఏ అద్భుత శక్తి దాగి వుంది.. శరీరాన్నీ, మనసునీ ఆనందంతో దూదిపింజంలా చేసేస్తోంది. ఆనాటి ఆ తొలి సమావేశాన్ని కళ్ళముందు పదే పదే సాక్షాత్కరింపచేస్తోంది.

జ్ఞాపకం ఎప్పుడూ గుండెల్లో పదిలంగానే వుంటుంది. కానీ వాటికి చిహ్నాలు కూడా వుంటే వాటిని పదేపదే హృదయ నేత్రం ముందు ఆవిష్కరింప చేసుకుని అనుభూతి చెందే అవకాశం వుంటుందనిపిస్తోంది!

''మరి మీరెలా నన్ను జ్ఞాపకం చేసుకున్నారు అని అడగాలని వుంది కదూ నీకు? నేను కవిని కాలేకపోయినందుకు జీవితంలో మొదటిసారిగా బాధపడ్డాను. నీ గురించిన మధురమైన వూహాలతో ఉక్కిరిబిక్కిరి అయిపోతూ వుండే వాడిని. కానీ కవిని కాలేకపోయినందుకు ఒక విధంగా సంతోషపడ్డాను కూడా! ఎందుకంటే కవులకి వాళ్ళ భావాలని ఒక్కసారి పేపర్ మీద పెట్టగానే మనసు స్థిమితపడుతుందిట! చిత్రకారులకీ అంతే. కానీ నేను నీ ఊహాలతో ఉక్కిరిబిక్కిరి అయిపోయాను!''

అనంత్ చెప్పిన చమత్కార భాష్యానికి అతనివైపు కళ్ళెత్తి చూడకుండా వుండలేకపోయింది సౌరభ.

★ ★ ★

సౌరభకీ, అనంత్‌కీ పెళ్ళయి హనీమూన్‌కి బయులుదేరారు. పెళ్ళయి మొదటి రాత్రి గడిచిన మర్నాటి నుంచీ అనంత్ సౌరభని వూరించటం మొదలుపెట్టాడు.

''నీకో అద్భుతమైన కానుక ఇద్దాం అనుకుంటున్నాను. ఏవిటో చెప్పుకో చూద్దాం''

''నేను ఊహించగలిగింది అయితే అది అద్భుతం అవ్వదుగా!''

''కాస్సేపు ఏదో ఒకటి చెప్పి నన్ను వూరించొచ్చు కదా! ఊహు అదికాదు, ఇదికాదు అని అంటూ నేను థ్రిల్ ఫీలవుతాను'' జాలిగా మొహం పెట్టినట్టు నటిస్తూ అన్నాడు అనంత్.

''మీకన్నా అద్భుతమైంది ఏవుండదు నాకు'' అనంత్ గుండెల మీద వాలిపోతూ తన్మయంగా అంది సౌరభ.

''కానీ వుంది!'' భార్య భుజాల చుట్టూ చేతులు వేసి మరింత దగ్గరకి లాక్కుంటూ అన్నాడు అనంత్.



## హాట్ బేబీ

ఇప్పుడు బాలీవుడ్‌లో హాట్ హీరోయిన్స్ గురించి మాట్లాడుకుంటే సెలీనా ప్రస్తావన లేకుండా ఆ చర్చ ముగియదు. ఎందుకంటే మంచి సెక్సీ హీరోయిన్‌గా ప్రేక్షకులనించి కితాబులందుకున్న సెలీనాకి కొంతమంది కామెంట్స్ కోపం తెప్పిస్తాయిట. 'వైట్ షర్ట్‌మీద బ్లూ జీన్స్ అంటే నాకెంతో ఇష్టం. ఈ డ్రెస్‌లో నేను చాలా అందంగా కన్పిస్తానని చాలామంది చెప్పారు. అయితే నేనిలా వేసుకోవడం కొంతమందికి ఇష్టం లేనట్టుంది. నేనేదో అశ్లీలంగా కనిపిస్తున్నానంటూ నన్ను విమర్శిస్తున్నారు. అందుకే వారి మాటల్ని నేనేమీ పట్టించుకోవడం లేదు' అంటూ రుసరుసలాడింది సెక్సీ భామ సెలీనా.

''అయితే తొందరగా ఇచ్చెయ్యకూడదూ ఆ గిఫ్ట్ ఏమిటో!''

''ఊహు! ఇప్పుడు కాదు, మనం హనీమూన్‌లో ఏకాంతంగా ఒకరి కౌగిలిలో ఒకరు గాఢంగా హత్తుకుపోయి వున్నప్పుడు!''

''అబ్బా! అంతవరకు వెయిట్ చెయ్యాలా? మనం ఇంకా బయలుదేరాం!'' అంది గానీ అనంత్ అంత అపురూపంగా ఇవ్వాలనుకుంటున్నప్పుడు తను తొందర చెయ్యకూడదు అనుకుంది. ఎదురు చూపులో వున్న ఆనందం అన్నిటికన్నా అద్భుతమైంది! అందుకే ''ఓకె'' అని ఒప్పేసుకుంది.

ప్రయాణం పొడవునా అనంత్ ఇవ్వబోయే ఆ అద్భుతమైన గిఫ్ట్ గురించి వూహించటానికి ప్రయత్నిస్తూనే వుంది. ''నేను గిఫ్ట్ ఇచ్చేవరకూ నువ్వు నా సూట్‌కేస్ ముట్టుకోకూడదు'' అని షరతు పెట్టాడు అనంత్.

''అంతా అబద్ధం. నాకు ఇచ్చే గిఫ్ట్ ఆ సూట్‌కేస్‌లో వుండదు!''

''అని ఎలా చెప్పగలవ్?''

''మీకన్నా అద్భుతం నాకేం వుండదని చెప్పానుగా''

''అయితే నేను గిఫ్ట్ ఇవ్వగానే బాగాలేదని డిసప్పాయింట్ చేస్తావా?''

''చూద్దాం!'' అనంత్‌ని ఉడికిస్తున్నట్టుగా అంది సౌరభ.

ఇద్దరూ ఎదురు చూస్తున్న ఆ క్షణం రానే వచ్చింది. చలిచలిగా వున్న సాయంకాలం. సౌరభ అనంత్ గుండెలమీద తలవాల్చుకుని వుంది.

''ఆరోజు నువ్వు నేను ఇచ్చిన గులాబీని చూపించగానే నాలో రేగిన తియ్యటి తుఫానుని వర్ణించటానికి మాటలు చాలవు. నీక్కూడా ఓ అద్భుతమైన ఓ కానుకని ఇవ్వాలని నాకు ఆ క్షణం లోనే అనిపించింది! అందుకే..'' అంటూ ఓ పెద్ద కవరుని సౌరభ చేతిలో ఉంచాడు.

కవరు తెరిచి చూసిన సౌరభ కళ్ళు ఆశ్చర్యంతో విచ్చుకున్నాయ్. గబగబా చేతిలో వున్న ఫొటోలన్నిటినీ మార్చి మార్చి చూసింది. హృదయం విస్మయానందాలతో పరవళ్ళు తొక్కుతుండగా బుగ్గలు సిగ్గుల మొగ్గలయ్యాయ్.

అవి ఎన్‌లార్జ్ చేసిన పెద్ద పెద్ద ఫొటోలు!

''తొలి సమావేశంలో పుష్పాన్నే అంత పదిలంగా దాచుకున్న ఈ అమ్మాయ్.. ఈ తొలిస్పర్శ జ్ఞాపకాలని ఎంత అపురూపంగా దాచుకుంటుందో అనిపించింది. మన హృదయాల్లో నిక్షిప్తమై వున్న ఆ అపురూప క్షణాలని దృశ్య కావ్యంగా నీ ముందు వుంచాలనిపించింది.

ఇది మొదటిసారిగా నన్ను తాకుతున్నప్పుడు-

ఇది మొదటిసారిగా నీ పెదవుల్ని నా పెదవులకి అందిస్తునప్పుడు-

ఇది మొదటిసారిగా నేను నీ హృదయం మీద వాలినపుడు...''

అనంత్ పెదవులని అందుకోవాలనే తహతహలోనే దూరం నటిస్తున్న తను చివరగా మధురమైన అలసటతో అనంత్ గుండెలమీద సేదతీరుతున్న తను...

''ఈ మధ్యలో ఫొటోలు కూడా వుంటే బావుండుననిపిస్తోందా?'' ఒకరిలో ఒకరు ఐక్యమైపోయే ఆ క్షణాలని గుర్తుచేస్తూ అన్నాడు అనంత్!

''ఛీ... అవి మాత్రం ఈ గుండెల్లో దాచుకోవలసినవే!'' అతని చేతులమధ్య గువ్వలా ఒదిగిపోతూ అంది.

''నువ్వు దాచుకున్న గులాబీని చూశాక నీకు ఈ కానుకని ఇవ్వాలనిపించింది.

అందుకే నేను అమెరికా నుంచి తెచ్చుకున్న బుల్లి కెమేరాని మన మొదటి రాత్రి నీకు తెలియకుండా అమర్చాను.

తొలి స్పర్శలో మన ఫీలింగ్స్‌ని మళ్ళీ మళ్ళీ ఇద్దరం కలిసి చూసుకోవాలనిపించింది! ఇప్పుడు చెప్పు నా ఈ కానుక అద్భుతంగా వుందా లేదా?''

''ఈ కానుక మన తనువులకీ, మనసులకీ సంబంధించింది కనుక చాలా చాలా అద్భుతంగా వుంది. కానీ చాలా గుట్టుగా, జాగ్రత్తగా దాచుకోవాలి సుమా!''

☆



## మరపురాని అనుభూతి

**బిగ్‌బి అమితాబ్‌తో కలిసి నటించాలని అందరికీ ఉంటుంది. అయితే ఇండస్ట్రీకొచ్చిన అతి కొద్దికాలంలోనే అందరిదృష్టిలో పడిన గ్రేసీసింగ్ గుర్తుందా? ఆమె ఇప్పుడు చెప్పలేని ఆనందంతో ఉబ్బితబ్బిబవుతోంది. 'బిగ్‌బితో కలిసి నటించాలని నాకు చిన్నప్పటినుంచి ఎంతో కోరికగా ఉంది. అర్మాన్ చిత్రంతో ఆ కోరిక నెరవేరింది. ఐ యాం వెరీ హేపీ' అంటోంది. అయితే ఇలా నటించడంలో తాను కొంచెం నెర్వస్‌గా ఫీలయ్యానంటోంది. నా జీవితంలో ఇదో మరపురాని అనుభూతి అని చెబుతున్న గ్రేసీ ఇప్పుడు బ్యూటిఫుల్‌గా కన్పిస్తోంది.**